

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

సోమవారం 28 ఏప్రిల్ 2025 పేజీలు 8

## స్థానిక సంస్థల్లో అన్ని పార్టీలు బీసీలకు 42 శాతం టికెట్ కేటాయించాలి.

- మహబూబ్నగర్ మేయర్ సీటును బీసీ మహిళకు రిజర్వ్ చేయాలి .
- పరస్పర సహకారంతో బీసీ లు అభివృద్ధి సాధించాలి.
- జాతీయ అఖిల భారత బీసీ సంఘటన సమితి అధ్యక్షుడు మెట్టుకాడి శ్రీనివాస్



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** బీసీలకు రాజ్యాధికారం సమగ్రాభివృద్ధి అనే అంశంపై ఆదివారం తెలంగాణ బీసీ మహాసభ ఆధ్వర్యంలో స్థానిక స్వర్ణకార భవన్ మోనప్పగుట్ట లో బీసీ ప్రముఖుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సమావేశం జిల్లా అధ్యక్షులు కుమ్మరి రామచంద్రయ్య అధ్యక్షతన జరిగింది. 21 బిసి కుల సంఘాల అధ్యక్ష కార్యదర్శులు ప్రతినిధులు హాజరైనారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన మెట్టుకాడి శ్రీనివాసులు మాట్లాడుతూ బీసీ కుల సంఘాలు పరస్పర సహకారంతో మన ఓటు మనకే అను నినాదం తో ఓట్లు చీల్చకుండా బీసీలకే వేసుకోవాలనీ కోరారు. రాజకీయ పార్టీలు స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం సీట్లు కేటాయించాలన్నారు మహబూబ్నగర్ మేయర్ సీట్లు బీసీ మహిళకు రిజర్వ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే( విశ్వకర్మ రాజు యువశక్తి ముద్ర వంటి) సంక్షేమ పథకాలను అందిపుచ్చుకోవాలని బీసీ కుల సంఘాలకు పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు ఇచ్చే సబ్సిడీ రుణాలలో బ్యాంకు లోను ముడిపెట్టి సివిల్ రేట్ అనే మెలిక పెట్టకుండా ఎలాంటి గ్యారెంటీ లేకుండా రుణాలు ఇచ్చి బీసీల సాధికారతకు జీవనోపాధి దోహదపడాలని కోరారు. ఇప్పటికీ జిల్లాలో సంపన్న వర్గాలు అధికారంలో ఉండి బీసీలను విడదీసి పాలిస్తున్నారని ఇది కుహనా రాజకీయ ప్రవృత్తని మండి పడ్డారు. బీసీలు అంకితభావంతో సమకాలీన రాజకీయాలను గమనిస్తూ మన ఓటు మనకు ఎన్ని నినాదంతో అనే నినాదంతో పోటీ చేయకుండా బీసీలకే వేసి రాజ్యాధికారం పొందాలని కోరారు ఈ స్థానిక సంస్థల ఎన్నికల గెలుపే జనరల్ ఎలక్షన్లో చట్టసభల్లో బీసీల రాజ్యాధికారానికి పునాది అవుతుందని తెలిపారు. ఒక బిసి సంఘం ఇంకో బీసీ సంఘాన్ని సోషల్ మీడియా ద్వారా విమర్శించడం లేదా ఇతర కామెంట్ చేయడం వల్ల మన వేలుతో మన కన్నెపొడుచుకున్నట్లు అవుతుందని సంపన్న వర్గాలకు ఇది ఆటపట అవుతుందని తెలిపారు సంయమనం పాటించాలని హితవు పలికారు.ఆచార్య జయశంకర్ విశ్వకర్మ సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి బ్రహ్మయ్య చారి మాట్లాడుతూ బీసీల కోసం అండగా ఉన్న ఎర్ర సత్యంను కుట్ర తో హత్య చేసిన వర్గానికి బీసీలు ఎందుకు వత్తాసు పలుకుతున్నారని ప్రశ్నించారు.ఓ బీసీ తప్పు చేస్తే మరో మంచి బిసిని గెలిపించాలి వర్గ శత్రువుకు బీసీలు కొమ్ముకాయటం సిగ్గు చేటన్నారు ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ప్రదీప్ రాష్ట్ర కార్యదర్శి చంచల రవికుమార్ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు కృష్ణాజి రామ్ శ్రీనివాస్ సీనియర్ కౌన్సిలర్ అచ్చు గట్ల అంజయ్య లక్ష్మీనారాయణ యాదవ్, రజక సంఘం అధ్యక్షుడు పురుషోత్తం పద్మశాలి అధ్యక్షులు సారంగి లక్ష్మీకాంత్, బవసార్ సంఘం అధ్యక్షులు బాండేకర్ విశ్వనాథ్ వీరశైవ సంఘం అధ్యక్షులు సిద్ధి రామప్ప మహేంద్ర సంఘం అధ్యక్షులు రాములు నాయి బ్రాహ్మణ అధ్యక్షులు సత్యం గౌడ సంఘం నాయకులు హరిప్రకాష్ గౌడ్ సుబ్రహ్మణ్యం మరియు బోయ నరసింహ కందమూరి మంజుల ఉమా మాధవి, రమాదేవి పుష్ప రాధ తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలకు తీవ్రంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

- తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్య గౌడ్



**మక్తల్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో కురిసిన భారీ వర్షం వడగళ్ళ వాన పిడుగు పాటు కారణంగా మండల పరిధిలోని గుర్లపల్లి, సంగంబండ ఉప్పరిపల్లి తదితర గ్రామాల్లో అకాల వర్షానికి కల్లాల్లో అరబెట్టిన ధాన్యాం నాని కల్లాల్లోకి నీళ్లు వచ్చి నీట మునిగి చేతికి వచ్చిన పంట కళ్ళ ముందే పాడై పోవడం వల్ల రైతుకు అపార నష్టం కల్గిందని అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి నష్టం అంచనా వేసి రైతులను ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్య గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. మక్తల్ మండలం ఉప్పరిపల్లిలో మేస్త్రి ఆంజనేయులు అనే రైతు పొలం దగ్గర పిడుగు పాటుకు గురై అక్కడిక్కడే మరణించారు.ఆ రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని అన్నారు.తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయలని కోరారు.



## శ్రీ కురుమూర్తి కొండకు పోటెత్తిన భక్తజనం

- గోవింద నామస్మరణతో మారుమ్రోగిన కురుమతి గిరులు



**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** పల్లె ప్రజల ఆరాధ్య దైవంగా కొలువబడుతూ పేదల తిరుపతిగా పేరుగాంచిన శ్రీ కురుమూర్తి స్వామి కొండకు భక్తులు పోటెత్తారు అది అమావాస్య కావడంతో జిల్లా నలుమూలల నుంచే కాకుండా పల్లె ప్రాంతాల నుంచి భక్తులు ద్విచక్ర వాహనాలు, ఆటోలు, కాలినడకన స్వామివారి కొండకు భారీగా తరలివచ్చారు. సందర్భంగా పల్లె జనులు శ్రీ కురుమూర్తి స్వామిని దర్శించుకునేందుకు తరలివచ్చారు.జాతర మైదానం తో పాటు ప్రధాన మెట్లపై బారులు తీరి క్యూ లైన్ లలో నిలుచుని స్వామివారిని దర్శించుకున్నారు.భక్తుల గోవింద నామస్మరణతో కురుమతి గిరులు పులకరించాయి.

## శంకర నేత్రాలయ సేవలు ప్రశంసనీయం



**వంగూరు మేజర్ న్యూస్ :** శంకర నేత్రాలయ హైదరాబాద్ గారి సేవలు ప్రశంసనీయమని గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు సీఎం సోదరుడు ఎనుముల కృష్ణారెడ్డి అన్నారు. శంకర నేత్రాలయ హైదరాబాద్ ఆధ్వర్యంలో ఎనుముల రామచంద్రమ్మ నరసింహారెడ్డి జ్ఞాపకార్థం నిర్వహించిన ఉచిత కంటి పొర చికిత్స శిబిరం ముగింపు సమావేశానికి ఆదివారం ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణకై తన వంతుగా మరిన్ని ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరికి కంటి చూపు ముఖ్యమని అన్నారు. కంటి చూపు కోల్పోయిన వారందరికీ కంటి చూపును ప్రసాదించిన శంకర నేత్రాలయ యాజమాన్యానికి సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ శాలువాలతో సన్మానించారు. పది రోజులు నిర్వహించిన కంటి వైద్య శిబిరంలో 3 వేల మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 700 మందికి అద్దాలు ఇవ్వడం జరిగిందని 210 మందికి కంటి శస్త్ర చికిత్సలు చేయబడినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్ రెడ్డి మాజీ ఉపసర్పంచి వేమారెడ్డి బొజ్జ కృష్ణారెడ్డి రాఘవేందర్ వంశీ రాము, జంగయ్య బాబు యాదవ్ సంతోష్ అనిల్ గోవర్ధన్ వెంకటయ్య యాదవ్ డాక్టర్ల బృందం తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
సోమవారం
28 ఏప్రిల్ 2025

## ప్రధాని మన్ కీ బాత్ వీక్షించిన బిజెపి నాయకులు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట లో ఆదివారం ప్రధాని నరేంద్రమోడీ ప్రజలతో ముఖాముఖిగా నిర్వహించిన మన్ కీ బాత్ కార్యక్రమాన్ని బిజెపి నాయకులు టివిలో వీక్షించారు. ఈ సందర్భంగా మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ మాట్లాడుతు ప్రజలతో మమేకమై ప్రతి నెలకొక సారి ప్రజలతో నేరుగా మాట్లాడి ప్రజల సమస్యలు సూచనలు స్వీకరించే ఏకైక ప్రధాని నరేంద్రమోడీ ఒక్కరే అని అన్నారు. ఇలాంటి ప్రధాని ఉండడం గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మిర్చి వెంకటయ్య, సైదప్ప తదితరులు పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ వరంగల్ సభకు భారీగా తరలిన నాయకులు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** వరంగల్ లో ఆదివారం జరిగిన బి ఆర్ ఎస్ రజతోత్సవ సభకు నారాయణపేట మండలం నుంచి మండల బి ఆర్ ఎస్ అద్యక్షుడు వేపూర్ రాములు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. కొటకొండలో పార్టీ గ్రామ అధ్యక్షులు సి. మల్లేష్. గ్రామంలో పార్టీ జెండా ఆవిష్కరణ చేసిన తర్వాత. గ్రామానికి వచ్చిన బస్సులో నాయకుల కార్యకర్తలతో బయలుదేరి వెళ్లారు. కార్యక్రమంలో వేపూర్ రాములు వెంకట్ రాములు గౌడ్. చందులాల్ నర్సిరెడ్డి నారాయణరావు యాదప్ప శేఖర్ గోవిందు వెంకటయ్య అజీమ్ పాషా ఖలీల్ అహ్మద్ సాయిలు రాజు ఆశప్ప లు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి చిన్ననాటి స్నేహితుల చేయూత



**వంగూరు మేజర్ న్యూస్ :** మండలంలోని తుమ్మల పల్లి గ్రామానికి చెందిన ఊరేంకి తిరుపతయ్య ఇటీవల మరణించడంతో పదవ తరగతి 2003 బ్యాచ్ చిన్ననాటి స్నేహితులు ఆదివారం వెళ్లి తిరుపతయ్య మరణానికి నివాళులర్పిస్తూ బాధిత కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలుపుతూ స్నేహితులందరూ కలిసి 55 వేల రూపాయలనగదు సోమవారం జరగబోయే దశదినకర్మ కార్యక్రమానికి 50 కేజీల బియ్యం సరిపడా సరుకులను మృతుని భార్య వసంతకు అందించడం జరిగింది.

## అర్హులందరికీఇందిరమ్మ ఇల్లు ఇంకేంటి సర్వేలో ఏవో నర్మదా



అర్హులకు ఇందిరమ్మ ఇల్లు ప్రభుత్వం మంజూరు చేస్తుందని ఏవో నర్మద తెలిపారు. ఆదివారం ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపికల్లో భాగంగా రామ్ రెడ్డి పల్లిగ్రామాలలో ఇంటింటి సర్వే నిర్వహించారు. సర్వే అనంతరం అర్హుల జాబితాను ఉన్నతాధికారులకు అందజేస్తామని ఆమె వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఏవో నర్మదా పంచాయతి కార్యదర్శి ఉమాదేవి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మే 3న నారాయణ పేట జిల్లా కేంద్రంలో మెగా జాబ్ మేళా

### - జాబ్ మేళా కరపత్రం ఆవిష్కరణ



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లాలో ఉన్న నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశం కల్పించేందుకు భీష్మరాజ్ ఫౌండేషన్ నడుం బిగించిందని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కే.రాజ్ కుమార్ రెడ్డి అన్నారు. భీష్మరాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నారాయణపేట కూరగాయల మార్కెట్ రోడ్డులో ఉన్న ఎస్.ఆర్.గార్డెన్స్ లో మే 3వ తేదీ శనివారం ఉదయం 9.30 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించ తలపెట్టిన మెగా జాబ్ మేళాకు సంబంధించిన కరపత్రాలను ఆదివారం నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం కానుకూర్తి గ్రామంలోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో రాజ్ కుమార్ రెడ్డి స్థానికులు, దేవాలయ నిర్వాహకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారాయణపేట జిల్లాలో చదువులు పూర్తి చేసిన యువతీ యువకులు ఈ మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ జాబ్ మేళాలో సుమారు 50 ప్రముఖ ఎం.ఎన్.సీ కంపెనీలు పాల్గొంటాయని తెలిపారు. ఇట్టి ఆవిష్కరణ కార్యక్రమం లో జ్ఞానేశ్వర్, భస్వరాజ్, భీమప్ప, శరణ్, లక్ష్మణ్, నవీన్, కాశప్ప, సంతోష్, అధిక సంఖ్యలో యువకులు, స్థానికులు, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## పహల్గం ఉగ్రవాద దాడులను నిరసిస్తూ కోవొత్తులతో ర్యాలీ..



**మద్దూరు మేజర్ న్యూస్ :** కొత్తపల్లి మండల కేంద్రంలో నిడిజింత గ్రామంలో వివేకానంద చౌరస్తా నుండి అంబేద్కర్ చౌరస్తా, గ్రామంలో విది వీధి కొవ్వొత్తులతో శనివారం రాత్రి తిరుగుతూ పాకిస్తాన్ మతోన్మాదులను శిక్షించాలి, భారత్ మాతాకీ జై, భారతీయుల ఐకృత వర్ధిల్లాలి, దేశ ప్రధాని మోది వెంబడి మేము ఉన్నామని నినాదాలు చేస్తూ, మొన్న పహల్గాం కాశ్మీర్లో భారతీయులపై పాకిస్తాన్ ఉగ్రవాదుల దాడుల్లో మరణించిన మన భారతీయులకు కొవ్వొత్తులతో సంతాపము తెలిపి వారి ఆత్మ శాంతి చేకూరాలని, రెండు నిమిషాలు మౌనం పాటించారు, అంతకుముందు గ్రామంలో ఉన్న యువకులు వారి ప్రసంగాన్ని వినిపించారు, పాకిస్తాన్ ముష్కరులను వెంబడి అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని , భారతీయుల ఐక్యతను పాకిస్తానీలు అవకాశం గా తీసుకోవడం హెయమైన చర్యగా అభివర్ణిస్తూ, అందరూ ఏకమై ప్రభుత్వానికి అండగా నిలిచి, వారిని వెంటనే శిక్షించాలని కోరారు, ఈ కార్యక్రమంలో, వివిధ పార్టీ నాయకులు, మైనార్టీ సోదరులు, గ్రామ యువకులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# సభకు తరలి వెళ్లిన గులాబీ సైన్యం



**కృష్ణ మేజర్ న్యూస్ :** బీఆర్ఎస్ (టీఆర్ఎస్) పార్టీ స్థాపించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అధ్యక్షతన వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించనున్న రజతోత్సవ బహిరంగ సభకు కృష్ణ మండలం బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు శివరాజ్ పాటిల్ అధ్వర్యంలో ఆదివారం గులాబీ సైన్యం పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. అంతకుముందు మండల వ్యాప్తంగా ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ జెండాను ఎగురవేసి పార్టీ తరపున ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సుల్లో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, అభిమానులు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా శివరాజ్ పాటిల్ మాట్లాడుతూ ఈ సభ ద్వారా మాజీ సీఎం కేసీఆర్ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలకు, నాయకులకు దిశ నిర్దేశం చేస్తూ, త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ప్రభంజనం సృష్టిస్తోందన్నారు. ఓడ దాటేదాకా ఓడ మల్లప్ప ఓడ్డుకెక్కినంక బోడి మల్లప్ప అన్నట్లు కాంగ్రెస్ పాలన సాగుతోందని విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు మళ్ళీ సీఎం గా కేసీఆర్ నే కోరుకుంటున్నారని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ 119 కి 119 సీట్లు సాధించి బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని శివరాజ్ పాటిల్ తెలిపారు.

# బిఆర్ సమావేశానికి తరలివచ్చిన పార్టీ శ్రేణులు



**మహమ్మదాబాద్ మేజర్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ వరంగల్ లో నిర్వహించి రజతోత్సవ కార్యక్రమానికి మండల వ్యాప్తంగా ఆయా గ్రామాల నుండి ఎంతోమంది టిఆర్ఎస్ కార్యకర్తలు తరలి వెళ్లారు. ఎన్నికల అనంతర అతి పెద్ద మహాసభ ఏర్పాటు చేయడం దీంతో పార్టీ అధినేత సీఎం కేసీఆర్ సభకు హాజరు కానున్నారు. ఆయా గ్రామాల నుండి ఎంతోమంది పార్టీ కార్యకర్తలు నాయకులు వెళ్లారు. పార్టీ ఓటమి పాలు అయిన తర్వాత అధినేత ఇదే మొదటిసారిగా కార్యకర్తలు మధ్యకు వచ్చి పార్టీ అభివృద్ధి భవిష్యత్తు ప్రణాళికను తయారుచేసే కార్యకర్తల ముందు పెద్ద పీటకు సిద్ధంగా ఉన్నట్లు పార్టీ సీన్లు భావిస్తున్నాయి ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ పై ప్రజలకు పథకాల పట్ల కొంత విసుగు వచ్చినందున అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా పార్టీ తగిన నిర్ణయం తీసుకున్నట్లు టిఆర్ఎస్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ నాయకులు బిక్షపతి. వెంకటరామ్ రెడ్డి.. గోపాల్ రెడ్డి. హనుమంతు గౌడ్. రాజేశ్వర్. అశోక్ గౌడ్. చౌదరి నారాయణ. కోట్ల రాములు. పుట్టి శంకరయ్య . శీలం హనుమయ్య. ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# మే 7న హైందవ భక్తి కళా సమ్మేళనం



**పాలమూరు మేజర్ న్యూస్ :** యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామి సన్నిధిలో నిత్య అఖండ హరినామ సంకీర్తన జరపాలని కోరుతూ మే 7వ తేదీన హైందవ భక్తి కళా సమ్మేళనం నిర్వహించనున్నట్టు అన్నమయ్య కళాక్షేత్రం మహబూబ్ నగర్ కో -ఆర్డినేటర్ పి.రాములు, భజన గురువు శంకర్ తెలిపారు. ఆదివారం హన్వాడ మండల కేంద్రంలో ఆంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో భజన గురువులు ఉంద్యాల రాములు, కొండ కృష్ణయ్య, ఎర్రన్నలతో కలిసి హైందవ భక్త కళా సమ్మేళనం పోస్టర్లను ఆవిష్కరించారు. సంకీర్తన సాంప్రదాయమే సనాతన ధర్మానికి ఊపిరిగా అన్నమయ్య కళాక్షేత్రం పీఠాధిపతి శ్రీ శ్రీ విజయ శంకర స్వామీజీ ఆధ్వర్యంలో హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద జరిగనున్న హైందవభక్తి కళా హైందవ భక్తి కళాకారులు, భజన గురువులు, భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో భజన కళాకారులు ,శేఖర్, బాలరాజు, రాజ గౌడ్, కొండ భీమయ్య, జోగు కృష్ణయ్య,వెంకటయ్య పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు యువకుడు మృతి... కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే...




**మక్తల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని దాదన్ పల్లి గ్రామంలో ఉరుములు మెరుపులతో కూడిన అకాల వర్షం పిడుగుపాటుకు గొర్ల కాపరీ కురుమూర్తి 16 గ్రామ శివారులోనీ పొలాల్లో గొర్రెల మెపుతూ ఉండగా అకాల వర్షానికి పిడుగు పడి అక్కడికక్కడే మరణించాడు. ఇట్టి విషయం తెలిసిన స్థానిక శాసన సభ్యులు డా. వాకిటి శ్రీహరి హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని పిడుగు పడి చనిపోయిన కురుమూర్తి పార్థీవ దేహాన్ని సందర్శించి మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు.మృతుడి కుటుంబానికి ప్రభుత్వం తరుపున తప్పక సాయం అందిస్తామని అన్నారు.

## మల్యాల బాలస్వామిని పరామర్శించిన వర్కింగ్ జర్నలిస్టులు



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** సీనియర్ జర్నలిస్టు మల్యాల బాలస్వామిని వనపర్తి జిల్లా వర్కింగ్ జర్నలిస్టులు పరామర్శించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స అనంతరం ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటున్న సీనియర్ జర్నలిస్టు మల్యాల బాలస్వామిని ఆదివారం జిల్లా వర్కింగ్ జర్నలిస్టులు పరామర్శించి యాక్సిడెంట్ కు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. రోడ్డు ప్రమాదంపై అధైర్య పడవద్దని, వర్కింగ్ జర్నలిస్టుల తరఫున అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ జర్నలిస్టులు బోలెమోని రమేష్, బొడ్డుపల్లి లక్ష్మణ్, గంధం దినేష్, కుమార్, మహమ్మద్ ఖలీల్, పికిలి రాము, పురుషోత్తం, తరుణ్, గోపాలకృష్ణ, రాజు, తిరుపతి, శ్రీనాథ్, రాకేష్, ఫోటోగ్రాఫర్ ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

## నేడు ఎమ్మెల్యే పర్యటన.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** నేను కల్వకుర్తి లో స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పర్యటిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం ఒక ప్రకటనలు తెలిపారు. ఉదయం 10 గంటలకు వ్యవసాయ మార్కెట్ యార్డు, జయ ప్రకాష్ నగర్ తండాలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నట్లు పేర్కొన్నారు, పార్టీ నాయకులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## విద్యుత్ ఘాతకానికి గేదె మృతి



**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని తాడిపర్తి గ్రామ శివారులో బోయ దేవేంద్రమ్మ కు చెందిన గేదె విద్యుత్ షాక్ గురై మృతి చెందినట్లు బాధితురాలు తెలిపారు రోజు మాదిరి 2 గేదెలను తీసుకొని తాడిపర్తి గ్రామ శివారు వ్యవసాయ పొలంలో గడ్డి మేస్తుండగా ప్రమాదవశాత్తు తెగిపడి ఉన్న విద్యుత్ వైర్ కు తగులుకొని గేదె మృతి చెందిందని దాదాపు గేద విలువ 80000 ఉంటుందని బాధితురాలు తెలిపారు శనివారం సాయంత్రం ఈదురుగాలులకు విద్యుత్ వైర్ తెగిపోయిందని ఈ విషయం తెలియక గేదెలు వెళ్లినట్లు తెలిపారు.

## మీర్జాపురం రంగారెడ్డి ని పరామర్శించిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి



**దరూర్ మేజర్ న్యూస్ :** ధరూర్ మండల పరిధిలోని మీర్జాపురం గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు రంగారెడ్డి మాతృమూర్తి ఇటీవలే అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు.ఈ విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి రంగారెడ్డిని పరామర్శించారు. వారి మాతృమూర్తి ఆత్మ శాంతి కలగాలని ఆ భగవంతుని ప్రార్థించారు.ఎమ్మెల్యే వెంట మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, సీసాల షాషా, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మేడే స్ఫూర్తితో ఉద్యమించాలి!

**- టి యు సి ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివుడు**




**చిన్న చింతకుంట మేజర్ న్యూస్ :** కార్మిక వర్గం పోరాడి సాధించిన 44కార్మిక చట్టాలలో మార్పులు తెస్తూన్న కేంద్ర ప్రభుత్వనికి వ్యతిరేకంగా 139వ మేడే స్ఫూర్తితో కార్మిక వర్గం ఉద్యమించాలని ఆదివారం చిన్నచింత కుంట మండల కేంద్రంలో 139వ మేడే పోస్టర్ ను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా టి యు సి ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివుడు మాట్లాడుతూ కాంట్రాక్టు, అవుట్సోర్సింగ్, కార్మికులను రెగ్యులరైజేషన్కై, సమాన పనికి సమాన వేతనంకై, ఉద్యోగ సామజిక భద్రతకై, జీవించడానికి సరిపడే లివింగ్ వేతనాలకై, పి ఎఫ్,ఈఎస్ఐ, సంక్షేమ బోర్డులకై కార్మికవర్గం పోరాడాలని కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కొడ్స్ అమలు నిలుపుదలకై వడ వాడల్లో పాలేల్లో, పట్టణాలలో, కర్మాగారలలో మే1న 139వ మేడే జెండాను ఎగురావేయాలని కార్మిక వర్గానికి పిలుపునిస్తున్నాము. ఈ కార్యక్రమంలో టి యు సి ఐ జిల్లా అధ్యక్షులు జే ఎన్.దేవదాన్నం, జిల్లా ఉపాధ్యక్షులు కోళ్ల. వెంకటన్న, జిల్లా నాయకులు ఏ. కొండన్న, అడివన్న, కోళ్ల అంజన్న, వెంకటేష్ గౌడ్, రాజు, కే. చంద్రన్న, పెంటన్న, తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని రక్షించుకుందాం.

**- బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయ్ కుమార్ రెడ్డి.**



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** రాజ్యాంగాన్ని రక్షించుకుందామని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని బెక్కెర గ్రామంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కడప కడపకు తిరుగుతూ కరపత్రాలు పంచుతూ రాజ్యాంగ పరిరక్షణ, మహాత్మా గాంధీ శాంతి సందేశాన్ని ప్రజలకు క్షుణ్ణంగా వివరించారు, కాంగ్రెస్ పార్టీ భారత రాజ్యాంగ విలువలను అనుసరిస్తూ పాలన సాగిస్తుందన్నారు, బిజెపి ప్రభుత్వం కుల మతాల మధ్య చిచ్చు పెడుతూ రాజ్యాంగాన్ని కాల రాస్తున్నారని మండిపడ్డారు, రాజ్యాంగమే శ్రీరామరక్ష అని రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు, ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు బాల్ రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మల్లె పల్లి జగన్, కల్వకుర్తి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, యువజన కాంగ్రెస్ కల్వకుర్తి అసెంబ్లీ అధ్యక్షులు దళపతి గౌడ్, యువజన కాంగ్రెస్ కల్వకుర్తి మండల అధ్యక్షులు బీస బాల్ రాజ్, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు మావిళ్ళ పల్లి వంశీ, భరత్ రెడ్డి, బండి సుదర్శన్, గ్రామస్తులు నారాయణ రెడ్డి, కృష్ణ రెడ్డి, అర్జున్, శివా రెడ్డి, భగవంతు, వెంకట్ రెడ్డి, పరిశరాములు తదితరులు ఉన్నారు.

## క్షేమంగా వెళ్లి ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆ దేవుడి ఆశీస్సులతో హజ్ యాత్రను పూర్తిచేసుకుని రావాలి

**- ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి**



**గద్వాల మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని ఉర్దూ భవన్ %ు% షాది ఖాన నందు గద్వాల నుండి హజ్ యాత్ర కు వెళుతున్న యాత్రికులకు ప్రభుత్వం తరపున టీకాలు వేయడం జరుగుతుంది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే దంపతులు బండ్ల జ్యోతి కృష్ణమెహన్ రెడ్డి హాజరయ్యారు. ఎమ్మెల్యే దంపతులు హజ్ యాత్రకు వెళ్తున్న 37 మందికి యాత్రికులకు టీకా వేసి, శాలువా కప్పి పూల దండలు వేసి ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ హజ్ యాత్రకు వెళుతున్న యాత్రికులు నలభై ఒక్క రోజుల పాటు అల్లా ప్రార్ధన మందిరంలో మీరు చేసే ప్రార్థనలు దేశం, తెలంగాణ రాష్ట్రం గద్వాల నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలని ప్రార్థించి రైతులకు సకాలంలో వర్షాలు పడి రైతుల గురించి వివిధ వ్యాపార సంస్థల అభివృద్ధి చెందాలి ప్రజలందరూ సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని మనస్ఫూర్తిగా ఆ అల్లాను వేడుకుంటూ దయతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ క్షేమంగా వెళ్లి ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆ దేవుడి ఆశీస్సులతో హజ్ యాత్రను పూర్తిచేసుకుని రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, జిల్లా సీనియర్ నాయకులు సత్య రెడ్డి, మాజీ ఎంపీపీ విజయ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, మాజీ కౌన్సిలర్స్ మురళి, నాయకులు షుకుర్, మోబిన్ నజీర్ అహ్మద్, చంద్రశేఖర్ రెడ్డి రిజ్వాన్ చంద్రశేఖర్, సీసాల షాషా, రామాంజనేయులు, దౌలన్న, నాగేంద్ర యాదవ్, రహెమన్, వైద్యాధికారులు , మైనార్టీ నాయకులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్, బీజేపీ నుంచి కాంగ్రెస్ లో చేరికలు



**అడ్డాకుల, మేజర్ న్యూస్:** అడ్డాకుల మండల కేంద్రానికి చెందిన బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కావలి రాజు, అడ్డాకుల మండల పరిధిలోని రాచాలకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు ఆదివారం హైదరాబాదులో దేవరకద్ర శాసనసభ్యుడు జి. మధుసూదన్ రెడ్డి స్వగృహంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి వారిని పార్టీలోకి జీఎంఆర్ సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడ్డాకుల మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అందరు కృషి చేయాలని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని కోరారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొండ జగదీష్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి జి. విజయ మోహన్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీహరి తదితర అడ్డాకుల మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# వరంగల్ కు తరలిన బీ ఆర్ఎస్ శ్రేణులు



అమరచింత, మేజర్ న్యూస్: వరంగల్ లో జరుగుతున్న బీ ఆర్ఎస్ రజదోత్సవ సభకు ఆదివారం అమరచింత మండలంలో బీఆర్ఎస్ శ్రేణులు తరలి వెళ్లారు. మండల పరిధిలోని అన్ని గ్రామాల నుంచి బీఆర్ఎస్ శ్రేణులు అమరచింతకు వచ్చి ఇక్కడ నుంచి వాహనాల లో తరలి వెళ్లారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం నుంచి 24 సంవత్సరాలు పూర్తి చేసుకుని 25 వ సంవత్సరంలోకి అడుగు పెట్టిన సందర్భంగా రాష్ట్ర పిలుపుమేరకు కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. అలాగే అమరచింత మున్సిపాలిటీ బీఆర్ఎస్ శ్రేణులు వరంగల్ కు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నరసింహులు గౌడ్, ప్రధాన కార్యదర్శి బాలరాజు, మాజీ సర్పంచ్ గోపాల్ నాయక్, మాది కో ఆప్షన్ సభ్యులు శాన్వాజ్ ఖాన్, నాయకులు రమేష్ ముదిరాజ్, తోకలి రమేష్, పురుషోత్తం, తదితరులు వెళ్లారు.

## అభ్యంతకర పోస్టులకు గ్రూప్ అడ్మిన్లే బాధ్యత వహించాలి - ఎస్సై నరేష్ కుమార్

**గోపాలపేట మేజర్ న్యూస్ :** సెల్ ఫోన్ వాట్సాప్ గ్రూపులలో అభ్యంతర పోస్టులకు గ్రూప్ అడ్మిన్లే బాధ్యత వహించాలని అలాంటి వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకొని బడునని ఎస్సై నరేష్ కుమార్ హెచ్చరించారు మతపరమైన రాజకీయ ఘర్షణలకు దారి తీసే పూకారులు వ్యక్తిగత దూషణలు రెచ్చగొట్టే ప్రసంగాలు వంటి పోస్టులు వ్యాప్తి చేయడానికి వాట్సఅప్ గ్రూపులను దుర్వినియోగం చేయవద్దని తెలిపారు ఎవరైనా ఇలాంటి కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు శాంతి భద్రత పరిరక్షణలో ప్రజలు పోలీసులకు సహకరించాలని అన్నారు వాట్సాప్ గ్రూపులలో అభ్యంతర పోస్టులకు ప్రధానంగా అడ్మిన్లే బాధ్యత వహించాలని అన్నారు.

సూర్య
www.suryaa.com
సోమవారం
28 ఏప్రిల్ 2025

## రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలి. రాష్ట్ర అధికార ప్రతినిధి కట్టా సుధాకర్ రెడ్డి



**వంగూరు మేజర్ న్యూస్ :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయం సాధించి సత్తా చాటాలని రాష్ట్ర బిజెపి అధికార ప్రతినిధి కట్ట సుధాకర్ రెడ్డి పిలుపునివ్వడం జరిగింది. మండల కేంద్రంలో ఆదివారం భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేసి భారతీయ జనతా పార్టీ సత్తా చాటాలని కార్యకర్తలకు పిలుపునివ్వడం జరిగింది . కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసిందని అలాగే పదేళ్ల రాష్ట్రాన్ని పరిపాలించిన బి ఆర్ఎస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని భారతీయ జనతా పార్టీకి ప్రజలు ఓట్లు వేయాలని ఉత్సాహంతో ఉన్నారని అన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్నటువంటి అభివృద్ధి పనులను చూసి ప్రజలందరూ స్వచ్ఛందంగా ఓట్లు వేయాలని ముందుకు వస్తున్నారని ప్రతి గ్రామంలో కార్యకర్తలు పోటీ చేసి గెలుపొందాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు బల్మూరు జానకమ్మ బిజెపి పార్లమెంట్ కన్వీనర్ రాగి రామకృష్ణారెడ్డి బిజెపిమండల పార్టీ అధ్యక్షులు ఆనంద్ రెడ్డి జిల్లా నాయకులు భీమయ్య మండల ప్రధాన కార్యదర్శి సైదులు అంజి శివ స్వామి పరమేష్ జానయ్య రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన కమిటీ ఏర్పాటు కొరకు బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశం



**రేవల్లి మేజర్ న్యూస్ :** రేవల్లి మండల్ కేంద్రంలో ఆదివారం భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు సభావత్ బాలు నాయక్ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మండల నూతన కమిటీ ఏర్పాటు గురించి సమీక్ష చేయడం జరిగింది. ప్రతి గ్రామం నుండి పార్టీ కార్యకర్తల జాబితా తయారుచేసి, దీని ద్వారా సోమవారం సమావేశంలో నూతన కమిటీని ప్రకటించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మనివర్ధన్ సాగర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ అజయ్ గౌడ్, మాజీ జిల్లా గిరిజన మూర్ఛ ప్రధాన కార్యదర్శి తిరుపతి నాయక్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు జమ్ములు, మండల ఉపాధ్యక్షులు రాము, బీజేవైఎం కార్యదర్శి తిరుపతి, బూత్ అధ్యక్షులు లింగస్వామి, గిరిజన మోర్చా మండల అధ్యక్షులు మైబుస్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వపు విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**రేవల్లి మేజర్ న్యూస్ :** రేవల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1986- 87వ సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు కలిసి 39 సంవత్సరాలకు వారి గురువులతో కలిసి ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు. ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సుఖ జీవన్ రెడ్డి గార్డెన్స్ లో ఈ కార్యక్రమం జరిగింది. పూర్వ విద్యార్థులు వారికి పాఠాలు చెప్పిన గురువులను సన్మానించారు. ఇన్ని సంవత్సరాల తర్వాత ఆనాటి పాత మిత్రులందరు కలుసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని పూర్వ విద్యార్థులు అందరన్నారు. అప్పటి విద్యార్థులను ఇప్పుడు కలవడం ఆనందంగా ఉందని పూర్వపు విద్యార్థులు తమని మర్చి పోకుండా గుర్తుంచుకున్నందుకు గురువులు కూడా ఎంతో సంతోషపడ్డారు. ఈ కార్యక్రమంలో గురువులు వెంకట్ రెడ్డి, జానకిరామిరెడ్డి, విష్ణువర్ధన్ రావు, నరసింహారెడ్డి, రాఘవరెడ్డి, 1986-87 సం పూర్వపు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమనికి హోస్ట్ గా పూర్వ విద్యార్థి నాగపూర్ గ్రామ మాజీ సర్పంచ్ పాపులు వ్యవరించారు.

## వరంగల్ సభకు బయలుదేరిన బి ఆర్ఎస్ నాయకులు



**గోపాలపేట మేజర్ న్యూస్ :** వరంగల్ సభకు మండలంలోని గ్రామాల నుండి బి ఆర్ఎస్ నాయకులు పెద్ద మొత్తంలో బయలుదేరి వెళ్లారు ప్రత్యేక రాష్ట్రం నినాదంతో పుట్టి 24 సంవత్సరాలు పూర్తి చేసుకుని 25 వసంతాల్లోకి అడుగుపెట్టిన సందర్భంగా వరంగల్ లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్వహించే బహిరంగ సభకు ప్రజలు బయల్దేరి వెళ్లారు.

# పాత్రికేయుల సంక్షేమమే ప్రెస్ క్లబ్ ఎజెండా....!

- పొదుపు సంఘాలతో చేదోడువాదోడుగా నిలవాలి
- భ్రమలతో కాకుండా వాస్తవంలో జీవించాలి
- గోపాల్ పేట ప్రెస్ క్లబ్ నూతన కమిటీకి సన్మానం



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** పాత్రికేయుల సంక్షేమమే ధ్యేయంగా ప్రెస్ క్లబ్ పాలకవర్గం ఎజెండాగా ఉండాలని సీనియర్ జర్నలిస్టు రవీందర్ రెడ్డి తెలిపారు. వనపర్తి జిల్లా గోపాల్ పేట మండల కేంద్రంలో ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన ప్రెస్ క్లబ్ కమిటీ సన్మాన కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన వనపర్తి జిల్లా వర్కింగ్ జర్నలిస్టులు అభినందనలు తెలియజేశారు. ప్రెస్ క్లబ్ అనేది అన్ని సంఘాల సమాహారమని.. రాజకీయాలకు అతీతంగా జర్నలిస్టుల కష్టసుఖాల్లో చేదోడువాదోడుగా నిలవాలని కోరారు. చిన్నచిన్న పొదుపులు కుటుంబాలనే కాకుండా సంఘాలను, గ్రూపులను ఎల్లప్పుడూ భద్రతగా ఉంచుతుందని, గోపాల్ పేట ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో కూడా ఒక ఖాతా తెరిచి.. నెలకు ఇంత మొత్తమని పొదుపు చేయాలని సూచించారు. ఆ మొత్తంతో జర్నలిస్టుల అనారోగ్య సమస్యలు, ఆర్థిక సమస్యలు, కుటుంబ సమస్యలను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ఎవరో ఏమో చేస్తారు అనే భ్రమల్లో ఉండకుండా జర్నలిస్టుల సమస్యలను ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో పరిష్కరించుకోవాలని సూచించారు. ఏవైనా విభేదాలు తలెత్తినా ఒకరికొకరు నేరుగా మాట్లాడి పరిష్కారించుకోవాలని, మూడో వ్యక్తితో చెప్పుకోవడం వల్ల విభేదాలు తీవ్రమవుతాయని తెలిపారు. సీనియర్ జర్నలిస్టు బొలెమోని రమేష్ మాట్లాడుతూ వ్యక్తిగత విభేదాల కంటే సంఘ సంక్షేమం ముఖ్యమని తెలిపారు. గోపాల్ పేట ప్రెస్ క్లబ్ సభ్యుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ వనపర్తి జిల్లా కేంద్రంలో వర్కింగ్ జర్నలిస్టులు అందుబాటులో ఉంటారని తెలిపారు. ప్రస్తుతం కేటాయించిన ప్లాట్లలో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు లభించే విధంగా కృషి చేస్తామని అన్నారు. ఇప్పటికే ఎమ్మెల్యే మేగారెడ్డి జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు, నిర్మాణంపై హామీ ఇచ్చారని అన్నారు. అక్రిడిటేషన్ కార్డుల విషయంలో కూడా ఎలాంటి అపోహలకు గురికావొద్దని, అందరికీ కార్డులు ఇచ్చేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో వివిధ పత్రికల స్టాఫ్ రిపోర్టర్లు లక్ష్మణ్, రాము, ఖలీల్, సీనియర్ జర్నలిస్టులు దినేష్, కుమార్, రాజు, అంజి, రాజు, రాకేశ్, తిరుపతి, పురుషోత్తం, గోపాలకృష్ణ యాదవ్ , తరుణ్, శ్రీనాథ్, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ప్రవీణ్, ఏం అనిల్, రాధాకృష్ణారెడ్డి బలరాం, ప్రేమ్,కృష్ణయ్య, శ్రీను నాయుడు,వంశీ,విష్ణు, అంజయ్య,శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి





**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాల్పేట మండల పరిధిలో ని తాడిపర్తి గొల్లోని మిట్ట దగ్గర ప్రమాదవశాత్తు ఆర్టీసీ బస్సు మోటార్ సైకిల్ ఎదురెదురుగా ఢీకొన్న సంఘటనలో శేఖర్ అనే యువకుడు మృతి చెందినట్లు ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు వివరాలు ఇలా ఉన్నాయి వనపర్తి పట్టణానికి చెందిన బండారు శేఖర్ (25) వ్యాపారం చేసుకుంటూ జీవనం కొనసాగించేవాడు అయితే ఆదివారం పనిమీద మండల పరిధిలోని బుద్ధారం గ్రామానికి మోటర్ సైకిల్ పై వెళ్లి తిరిగి వనపర్తికి వస్తుండగా వనపర్తి డిపో ఆర్టీసీ బస్సు వనపర్తి నుండి పెద్ద కొత్తపల్లికి వెళ్ళుచుండగా ప్రమాదవశాత్తు గొల్లోని మిట్ట దగ్గర ఎదురెదురుగా ఢీకొనడంతో శేఖర్ అక్కడికక్కడే మృతి చెందాడు సంఘటన స్థలానికి ఎస్సై నరేష్ కుమార్ వెళ్లి బాధితుని వనపర్తి ప్రభుత్వాసుపత్రి తరలించారు భార్య శిరీష ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు బాధితుడికి కూతురు కుమారుడు ఉన్నారని తెలిపారు.

## 2వ,రోజు జైబాపు, జైభీమ్, జైసంవిధాన్ పాదయాత్ర



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** జడ్చర్ల శాసనసభ్యులు అనిరుద్ రెడ్డి ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 2వ,రోజు జైబాపు, జైభీమ్, జైసంవిధాన్ పాదయాత్ర కొనసాగింది.మండల పరిధిలోని కోళ్లగుట్ట తండా, లింగంపల్లి, గుబ్బడిగుచ్చతండా, రేకుల చౌడపూర్, ఊరంచుతాండ, లోకిరేవు, ఇప్పటూర్, మల్లారెడ్డిపల్లి, కారుకొండ, కారూర్, మల్లారెడ్డిపల్లి, దొడ్డిపల్లి, కూచూర్, హన్మాసానిపల్లి, రుద్రారం, సిద్దోటం, తీగలపల్లి, కాకర్ల పహాడ్ గ్రామాలలోజైబాపు, జైభీమ్, జైసంవిధాన్ ను ప్రచారం చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పార్లమెంట్ నిండు సభలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్‌ను,రాజ్యాంగాన్ని కించపరిచేలా చేసిన అవమానకరమైన వ్యాఖ్యలకు వెనక్కి తీసుకొని భారతి జాతికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని,పేదల ప్రభుత్వమని,రాష్ట్రంలో ఉన్న పేదరికం తొలగించడానికి అనేక కార్యక్రమాలను తీసుకొచ్చిందని, విద్యార్థులకు, నిరుద్యోగులకు, యువతకు, మహిళలకు, రైతులకు ప్రత్యేక పథకాలను కల్పించిందని,ఇల్లులేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేసిందని,ఇలా రకాలైన పథకాలతో ప్రజలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి కృషి చేస్తుందని,మండల పరిధిలోని అన్ని గ్రామాల అభివృద్ధికి ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రామచంద్రయ్య,మార్కెట్ కమిటీ చైర్మన్ హరలింగం,మైసమ్మ కమిటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి,కారుకొండ భూపాల్ రెడ్డి,కొల్లూరు ఖాజా మైనుద్దీన్,కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు భాస్కర్ నాయక్,ఏఎంసి డైరెక్టర్ శంకర్ నాయక్,కూచూర్ సురేష్,నవాజ్ రెడ్డి,రవీందర్ రెడ్డి,రమేష్ గౌడ్,శ్రీహరి,ప్రేమ్ చంద్,నీల్యా నాయక్,ఇప్పటూర్ రవి కిరణ్,రాజశేఖర్,కొల్లి నరసింహులు,ఎల్హెచ్పిహెచ్ మండల అధ్యక్షులు సంతోష్ నాయక్,నరేష్,మంగేష్ నాయక్,సత్యం,మచ్చేందర్ కోళ్లగుట్ట తండాలో భాస్కర్ నాయక్,తులసి రామ్ నాయక్,లింగంపల్లిలో సుధాకర్ రెడ్డి,నవీన్,కృష్ణ,కిషన్ గూడాలో గోపాల్ యాదవ్,కృష్ణ ఆర్సిపూర్లో రఘువీర్ శర్మ,సత్యం,ఊరంచు తండాలో శంకర్ నాయక్, గోపాల్ నాయక్, లోకిరేవులో యాదయ్య, కృష్ణయ్య, సురేందర్ గౌడ్, ఇప్పటూర్లో సురేందర్, మాధవులు, కారుకొండలో శ్రీనివాస్ గౌడ్, రంగారెడ్డి, సుదర్శన్, రుద్రారంలో ఏఎంసీ డైరెక్టర్ వెంకటేశ్ యాదవ్ కుర్వ వెంకటేష్,కూచూర్లో సంతోష్ కుమార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి. - డి వై ఎస్ ఓ వెంకటేష్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లాలోమే ఒకటి నుండి జూన్ 6 వరకు నిర్వహించే ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని డి వై ఎస్ ఓ వెంకటేశ్వర్లు తెలిపారు. వేసవి సెలవుల్లో చిన్నారులు విద్యార్థులను వివిధ క్రీడాంశా లలో తీర్చిదిద్దడానికి జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో మొత్తం 10 శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పట్టణ గ్రామీణ విద్యార్థులను ఉత్తమక్రీడాకారులుగాతీర్చిదిద్దేందుకు శిక్షణ శిబిరాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. నారాయణపేట మక్తల్ పట్టణాల్లో నాలుగు గ్రామీణ ప్రాంతాల్లో పది క్రీడా శిబిరాలు ఏర్పాటు చేస్తామన్నారు. ప్రతిరోజు ఉదయం 6 నుండి 8 సాయంత్రం నాలుగు నుండి ఏడు వరకు శిక్షణ ఇవ్వనున్నారనీ తెలిపారు. క్రీడాకారుల వివరాలను ఆన్లైన్లో రిజిస్టర్ చేసుకోవాలన్నారు.ఆసక్తి ఉన్న చిన్నారులు శిక్షణ శిక్షకుల వద్ద తమ పేర్లు నమోదు చేసుకోవాలనీ సూచించారు. ఇతర వివరాలకు 9490409900 నంబరు సంప్రదించాలని ఆయన తెలిపారు.

## 139 వ మేడే ఉత్సవాలను జయప్రదం చేయండి




**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** 139 వ మేడే ఉత్సవాలను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో భగత్ సింగ్ నగర్ సిపిఐ కార్యాలయం ముందు గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు శ్రీహరి మాట్లాడుతూ కార్మికులు కర్షకులు మేడే ఉత్సవాలను జయప్రదం చేయాలని ఎంతోమంది ప్రాణ త్యాగాలతో కార్మిక హక్కులను సాధించుకున్న సందర్భంగా మేడే ఉత్సవాలను జరుపుకుంటామన్నారు కార్మికుల ప్రాణ త్యాగాలతో సాధించుకున్న కార్మికుల హక్కులను ఈ ప్రభుత్వాలు కాలరాస్తూ నాలుగు లేబర్ కోట్లుగా విభజించి కార్మికులకు అన్యాయం చేస్తున్నాయని ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే కార్మికులు అందరూ ఏకమై కేంద్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తారని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ ఏఐటియుసి నాయకులు రమేష్ ఎర్రకురుమయ్య చిన్న కురుమయ్య గంధం శ్రీనివాసులు వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప దేవాలయంలో అన్నదానం



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** పట్టణంలోని యాద్గీర్ రోడ్ లో గల అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రధానోపాధ్యాయులు నీలమ్మ సీతారా ములు దంపతుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు అంతకు ముందు స్వామి వారి మూల విరాట్ విగ్రహానికి శరణ ఘోషలతో మహా అభిషేకం అలంకరణతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం వారు అన్నదానం చేయడం ఇతరుల ఆకాలిని తీర్చిన వారు అవుతారని సృష్టిలో అన్నదానాన్ని మించింది మరొకటి లేదని అన్నారు ఈకార్యక్రమంలో దేవాలయ కమిటి సభ్యులు భక్తులు మహిళలు ఉపాధ్యాయూలు తదితరులు పాల్గొన్నారు.

## ఉమామహేశ్వరాలయంలో వైభవంగా అమావాస్య వేడుకలు



**మక్తల్ మేజర్ న్యూస్ :** అమావాస్య పర్వదినం సందర్భంగా పట్టణ కేంద్రంలోని ఆజాద్ నగర్ లో వెలిసిన శ్రీ ఉమామహేశ్వరాలయంలో అమావాస్య వేడుకలు వైభవంగా జరిగాయి. ఆదివారం అమావాస్య సందర్భంగా ఆలయ అర్చకులు సిద్దరామయ్య స్వామి ఆధ్వర్యంలో తెల్లవారుజామున 4 గంటల నుండి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు .ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు స్వామి వారికి అభిషేకాలు చేయించి మొక్కలు చెల్లించుకున్నారు. అభిషేకం విశేష పూజలు అనంతరం స్వామివారికి విశేష అలంకరణ గావించారు .అలంకరణ అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భజన కార్యక్రమాలను నిర్వహించారు. తదుపరి మహా మంగళహారతి అనంతరం బి.రవిందర్ లావణ్య దంపతులు అన్నదాన కర్తలుగా వ్యవహరించి భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు స్వామి వారిని దర్శించుకుని అన్నప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు చిన్న కృష్ణయ్య ,పోలేపల్లి అనంత కుమార్, బి. శ్రీనివాసులు,వాకిటి అంజయ్య , జానమొల్ల పాపిరెడ్డి, నవీన్, పి .నాగరాజు, పెద్ద వెంకటయ్య,వంశీ, రవి, గుడిసె మహేష్ ,కరణ్ ,గుడిగండ్ల నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై పై పిర్యాదు చేస్తే చర్యలు తీసుకోరా!

**- పేరు పక్కన తోక లేకపోతే న్యాయం జరగదా?**
**- ఎవరి అండతో బహుజన నాయకులను బెదిరిస్తున్నరు?**
**- బీఎస్పీ నాయకుడిని బెదిరించిన ఉట్కూర్ ఎస్సై పై జిల్లా ఎస్పీకి పిర్యాదు!**
**- చర్యలు తీసుకోకపోతే కోర్టును ఆశ్రయిస్తాం!**
**- బీఎస్పీ నారాయణ పేట జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్**






**మరికల్ మేజర్ న్యూస్:** బీఎస్పీ నాయకుడిని బెదిరించి ఘోరమైన అవమానానికి గురి చేసి మొబైల్ ఫోన్ లాక్కున్న ఉట్కూర్ ఎస్సై కృష్ణం రాజు పై జిల్లా ఎస్పీ కి పిర్యాదు చేస్తే ఇప్పటి వరకు విచారణ జరిపి చర్యలు తీసుకపోవడమేంటని బీఎస్పీ నారాయణ పేట జిల్లా అధ్యక్షులు (ఎమ్మెల్యే అభ్యర్థి) బొదిగెలి శ్రీనివాస్ ప్రశ్నించారు. ఆదివారం మరికల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత నాలుగు రోజుల క్రితం ఓ కేసు విషయంలో బాధితుని తరపున మాట్లాడటానికి పోలీస్ స్టేషన్ కు వెళ్తే అధికార పార్టీ నాయకులతో కుమ్మక్కై ఒక జాతీయ పార్టీకి చెందిన మా పార్టీ మండల నాయకుడిని బెదిరింపులకు పాల్పడి మొబైల్ ఫోన్ లాక్కుని అవమాన పరిచి కేసు నమోదు చేస్తామని బెదిరించాడని ఆరోపించారు. ఈ విషయంపై జిల్లా ఎస్పీ కి పిర్యాదు చేసినా ఇంతవరకు ఎందుకు విచారణ జరిపి చర్యలు తీసుకోలేదని ఇందిరమ్మ రాజ్యంలో రేవంత్ రెడ్డి పాలనలో బహుజన కులాల ప్రజలకు న్యాయం జరగదా అంటూ ప్రశ్నించారు.తక్షణమే ఉట్కూరు ఎస్సై పై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.తక్షణమే చర్యలు తీసుకోకపోతే డీజీపీ కి పిర్యాదు చేసి కోర్టును ఆశ్రయిస్తామని తెలిపారు.

## 5 లక్ష రూపాయల ఎల్ ఓ సి లెటర్ ను అందజేసిన ఎమ్మెల్యే



**గద్వాలమేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు గద్వాల మండల పరిధిలోని గోనుపాడు గ్రామానికి చెందిన రాధిక తండ్రి ఆంజనేయులు, మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయిన 2 లక్ష 50వేలు రూపాయలు ఎల్ ఓ సి లెటర్ ను గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగినది. అదే విధంగా గద్వాల మండలం పరిధిలోని గోనుపాడు గ్రామానికి చెందిన మరియు ఆంజనేయులు తండ్రి కర్రెప్ప మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయిన 2 లక్ష 50వేలు రూపాయలు ఎల్ ఓ సి లెటర్ ను గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాజీద్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, నాయకులు నజీర్ అహ్మద్, మోబిన్ , రిజ్వాన్, రామాంజనేయులు నాగేంద్ర యాదవ్, దౌలన్న, రెహమాన్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రేటర్ హైదరాబాద్ ఎం ఎల్ సి ఎన్నికల్లో ఏకమైన దేశద్రోహులు

**- కాంగ్రెసం ఎంఐఎంం వి.ఆర్.ఎస్ ఈ మూడు పార్టీ లు ఒక్కటే అని మళ్ళీ రుజువయ్యింది**
**- బిజెపి జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు.**



**గద్వాల మేజర్ న్యూస్:** గద్వాల పట్టణంలోని డికె. బంగ్లా లో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు మాట్లాడుతూ మెజారిటీ సభ్యులున్నా పార్టీలు ఎన్నికల్లో పోటీ చేసేది పోయ్ తెలంగాణ లో కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నాయి. గ్రేటర్ హైదరాబాద్ ఎం ఎల్ సి ఎన్నికల్లో బీజేపీ కి పూర్తి స్థాయి వోటింగ్ లేకున్నా ఎన్నికల్లో మాత్రం పోటీ చేసింది ప్రజలిచ్చిన పదవులకు గౌరవం ఇస్తూ ఎప్పుడు ఎన్నికలోచ్చిన గెలుపోటములు పక్కన పెట్టి తెలంగాణ రాష్ట్రం లో ప్రజాక్షేత్రంలో పోటీకి సై అంటూ ముందుకెళ్తున్న ఏకైక పార్టీ బీజేపీ మాత్రమే. ఎం ఎల్ సి ఎన్నికలో కూడా అధికార కాంగ్రెస్ పార్టీ ఒక్క ఎం ఎల్ సి కి పోటీ చేస్తే వి.ఆర్.ఎస్ పార్టీ రెండు ఎం ఎల్ సి ఎన్నికల్లో పోటీ చేయలేకపోయింది .ఇప్పుడు గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో కూడా బి.ఆర్.ఎస్ కాంగ్రెస్ కుమ్మకై మతం ఆధారంగా ఉన్న ఎంఐఎం కి అండగా నిలవడం మీ కుట్ర రాజకీయాలకు అద్దం పడుతోంది. ఇప్పుడేమో బి.ఆర్.ఎస్ పార్టీ రజతోత్సవాల పేరిట డైవర్ట్ రాజకీయాలను మొదలెట్టింది. 10 ఏళ్ళు అధికారం అనుభవించిన బి ఆర్ ఎస్ పార్టీ ఈ సంవత్సర కాలం లో ఒక్క ఎన్నికల్లో కూడా పాల్గొనలేదు దీనికి ఏమి సమాధానం చెబుతుంది ప్రజా క్షేత్రం లో ప్రజల కోసం పని చేసేది పోయ్ పార్టీని కాపాడుకోవడానికి వారు చేసిన అవినీతిని కప్పిపుచ్చుకోవడానికి కాంగ్రెస్ తో కుమ్మక్కు రాజకీయాలు చేసుకుంటూ కాంగ్రెస్ తో చేతులు కలుపుతూ బి.ఆర్.ఎస్ కాంగ్రెస్ కు మధ్యవర్తిత్వం కోసం ఎంఐఎం ను వాడుకుంటూ రాష్ట్ర అభివృద్ధి ని అధోగతిపాలు చేస్తూ 6 గ్యారెంటీల అమలు పై కాంగ్రెస్ పార్టీని నిలదియ్యకుండా ఫార్మ్ హౌస్ రాజకీయాలు చేస్తున్న బి.ఆర్.ఎస్ పార్టీ కి ప్రజాక్షేత్రం లో ఓటమి తప్పదు. రేపు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా బి.ఆర్.ఎస్ కాంగ్రెస్ ఎంఐఎం పార్టీలు కలిసే ఎన్నికలకు సిద్ధమవుతున్నట్టు కనిపిస్తుంది. బీజేపీ మాత్రం ఏ ఎన్నిక వచ్చిన ఒంటరిగానే పోటీ చేస్తుంది అలాగే ,కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలపై నిలదిస్తుంది తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి లో బీజేపీ పాత్ర కీలకం కాబట్టి మా పార్టీ పోరాటం ఆగదు రాష్ట్రన్నీ భ్రష్టు పట్టిస్తున్న మూడు పార్టీలను రాష్ట్ర నుంచి తరిమికొట్టడానికి తెలంగాణ రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని గుర్తుంచుకొండి స్థానిక ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా మెజారిటీ సీట్లు సాధించడం ఖాయం 2028 ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధికారం రావడం ఖాయం. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్లు బండల వెంకట రాములు,అక్కల రమాదేవి, జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కుమార్ ఎక్బోటే,జిల్లా ఉపాధ్యక్షుడు రజక నరసింహ,జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దేవా దాస్,ఐటీ సెల్ కన్వీనర్ చిత్తారి కిరణ్, రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యుడు అనిల్ ,పట్టణ ఉపాధ్యక్షుడు డబ్బిలేటి నరసింహ,మండల అధ్యక్షుడు శ్రీనివాసులు, బిజెపి సీనియర్ నాయకులు పసుల రామకృష్ణ, మోహన్ రెడ్డి, మధు గౌడ్, నరేష్ గౌడ్, హరి తదితరులు ఉన్నారు.

## వరంగల్ మిట్టింగ్ కు బయలుదేరిన కిష్టాపూర్ బి అర్ యస్ నాయకులు



**ధన్వాడ మేజర్ న్యూస్ :** ధన్వాడ మండలం కిష్టాపూర్ గ్రామంలో బి ఆర్ యస్ పార్టీ మండల అధ్యక్షులు ఎం వెంకటరెడ్డి మండల యూత్ అధ్యక్షులు జె సునీల్ రెడ్డి జిల్లా సీనియర్ నాయకులు జె మురళీధర్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ పార్టీ అధ్యక్షులు రేషన్ బాలయ్య పార్టీ జెండా ఎగరవేయడం జరిగింది. అనంతరం చలో వరంగల్ రజతోత్సవ బహిరంగ సభకు బయల్దేరి వెళ్లడం జరిగింది కార్యక్రమంలో ధన్వాడ మండలం పిఎసిఎస్ వైస్ చైర్మన్ గండిరాజు మాజీ ఎంపీటీసీ జోగు కడపయ్య మండల సీనియర్ నాయకులు పి శ్రీనివాసులు మాజీ సర్పంచ్ పోచన్న మాజీ ఉపసర్పంచ్ బి శ్రీనివాసులు మాజీ వార్డ్ మెంబర్ వై రాజేందర్ రెడ్డి సీనియర్ నాయకులు గండి చెన్నప్ప బి కృష్ణయ్య బి ఆంజనేయులు వడ్డే ఆంజనేయులు బి మొగులయ్య కడపన్న జైదు కడపయ్య ఎం కడపయ్య రేషం బాలయ్య బాలకృష్ణయ్య ఎన్ ఈశ్వరయ్య జైదు బాలయ్య చిలక వెంకటయ్య నరేందర్ గౌడ్ డి రాజేష్ హనుమంతు కథలయ్య బి రాజు వి కొండప్ప జి రాజు జయ కొండప్ప సాకలి బాలయ్య సాకలి వెంకటయ్య చాకలి బాలు ఆకలి కొండయ్య డి సంజయ్ అన్న బి నారాయణ కురుమయ్య ఈ పెంటప్ప మోరల్ గౌడ్ వడ్డే సాయిలు వడ్డే ఆంజనేయులు వడ్డే నరేష్ వెంకటరాములు పింజర్ వెంకటయ్య సుధాకర్. జె రాజేందర్ రెడ్డి. శిల్ప సాంబ.తదితరులు బయలుదేరి వెళ్లారు.

## వరంగల్ కు తరలి వెళ్ళిన గులాబి దండు...



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** బిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని నారాయణపేట జిల్లా కేంద్రంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో అలాగే మరికల్ అంతర్ రాష్ట్ర రహదారిపై బిఆర్ఎస్ పార్టీ జెండాను ఎగురవేసిన జిల్లా అధ్యక్షులు ఎస్.రాజేందర్ రెడ్డి ఛలో వరంగల్ సందర్భంగా నారాయణ పేట నియోజకవర్గం లోని ప్రతి గ్రామం నుంచి ప్రత్యేక వాహనాలలో గులాభి దండు కదిలి వెళ్ళింది. ఈ సందర్భంగా జిల్లా పార్టీ కార్యాలయం దగ్గర వాహనాల ర్యాలీని గౌరవ జిల్లా అధ్యక్షులు ఎస్.రాజేందర్ రెడ్డి గులాభి జెండా ఊపి ప్రారంభించారు. కేవలం ఒక్క నారాయణ పేట నియోజకవర్గం నుంచే 30 బస్సులు, 155 వాహనాలలో 3300ల మంది వరంగల్ సభకు తరలి వెళ్ళారు. అంతకు ముందు అన్ని గ్రామాలలో, అన్ని వార్డులలో గులాభి జెండాలను ఎగురవేశారు ఇట్టి కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వరంగల్ కు భారీగా తరలిన బీఆర్ఎస్ శ్రేణులు



**చారకొండ: మేజర్ న్యూస్ :** ఏప్రిల్ 27 బీఆర్ఎస్ పార్టీ అవిర్భవం 25 సంవత్సరాల సందర్భంగా వరంగల్ లో నిర్వహించే రజతోత్సవ సభకు మండల కేంద్రంతో పాటు మండలంలోని జూపల్లి, చంద్రాయన్ పల్లి, తిమ్మాయిపల్లి, గోకారం, సిర్సనగండ్ల, తుర్కలపల్లి,శాంతి గూడెం, ఆగ్రహారం తండా, జేపల్లి తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణులు ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ జెండాలను ఆవిష్కరించారు. అనంతరం ఆయా గ్రామాలను నుండి ఆర్టీసీ బస్సులు, ప్రైవేటు వాహనాల్లో ఆయా గ్రామాల నుండి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు. కార్యక్రమాల్లో టబీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఏదిరే రవిందర్, సింగిల్ విండో మాజీ చైర్మన్ గజ్జ యాదయ్య గౌడ్, కల్వకుర్తి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గుండె యాదగిరి గౌడ్, మండల యూత్ ప్రెసిడెంట్ చండిశ్వర్ గౌడ్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు సవారి శ్రీను, మాజీ కో ఆప్షన్ నెంబర్ సలీం, సింగల్ విండో డైరెక్టర్ రమేష్, మాజీ ఎంపీటీసీ ముదిగొండ ఈదమయ్య, శ్రీశైలం, చింతపల్లి రమేష్ గౌడ్, శేఖర్ గౌడ్, కందికంటి శివ గౌడ్, మహేష్ గౌడ్, ఆంజనేయులు, సత్యం గౌడ్, కలమందల జగపతి, తిరుపతయ్య చారి, కార్యకర్తలు. యువకులు . అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కుల దినం మేడే




**పాలమూరు మేజర్ న్యూస్ :** కార్మిక హక్కుల దినం మేడేను విజయ వంతం చేయాలని సిఐటియూ జిల్లా కోశాధికారి చంద్రకాంత్ కోరారు. ఆదివారం మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో జరిగిన అనుబంధ సంఘాలతో సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మేడే ను ఒక పండుగలా కాకుండా దీక్ష దినంగా జరపాలని, మేడే పోరాట స్ఫూర్తితో పెట్టుబడుదారులు, కార్పొరేటు మతోన్మాద దోపిడి, దాడులు,అణచివేతలకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు.కార్మిక వర్గ ఐక్యతకు సాధించి, వర్గ పోరాటాలు ఉధృతం చేయాలన్నారు.కార్యక్రమంలో సిఐటియు టౌన్ కన్వీనర్ జి రాజ్ కుమార్, ప్లంబర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ముక్తార్కన్, బజార్ అమాలిస్ యూనియన్ సీనియర్ నాయకులు అంజనేయులు, రైల్వే హమాలీ యూనియన్ నాయకుడు యాదగిరి, కూరగాయల హమాలి యూనియన్ నాయకులు శ్రీశైలం, ఏనుగొండ హమాలిస్ యూనియన్ కార్యదర్శి సాయిలు, నరసింహులు పాల్గొన్నారు.

## ఈ -కుబేర్ లో ఉన్న అన్ని పెండింగ్ బిల్స్ విడుదల చేయాలి

### - టీఎస్ యుటిఎఫ్




**పాలమూరు మేజర్ న్యూస్:** ఈ కుబేర్ లో పెండింగ్ లో ఉన్న బిల్లులన్నీ విడుదల చేయాలని టి ఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రవి ప్రసాద్ గౌడ్,నాయకులు కిష్టయ్య డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ జూనియర్ కళాశాలలో జరిగిన జిల్లా ఉద్యమ శిక్షణ తరగతుల్లో వారు పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలు, విద్యారంగాన్ని, బలోపేతం చేయాలని, దీనికోసం గ్రామస్థాయిలో అన్ని రాజకీయ పార్టీల నాయకులు పూర్వ ప్రజాప్రతినిధులు ఉపాధ్యాయులు మహిళా సంఘాలు కలిసికట్టుగా కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక తరగతులు ప్రారంభించాలని, ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ముందుగానే విద్యార్థుల నమోదు ప్రక్రియ ప్రారంభించాలని, ప్రభుత్వ యంత్రాంగం మొత్తం పనిచేయాలని, ప్రజాప్రతినిధులు, మంత్రులు, ఎమ్మెల్యే, ఎంపీలు నమోదు ప్రక్రియలో ప్రత్యక్షంగా పాల్గొనాలని కోరారు. శిక్షణా తరగతులకు ప్రిన్సిపల్ గా జిల్లా ఉపాధ్యక్షులు పి ఉమాదేవి వ్యవహరించగా, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కే రవికుమార్, ఎన్ వెంకటేష్, అధ్యక్షులు ఆర్ నర్సింలు, జిల్లా కోశాధికారి వీ భాస్కర్, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## హిందూ ధర్మానికి ప్రతిఘటనగా వీరశైవ మతం ఉద్భవించింది

### - వీరశైవ సమాజం జిల్లా అధ్యక్షుడు శ్రీశైలం



**పాలమూరు మేజర్ న్యూస్:** వీరశైవ లింగాయత్ మతం, వైదిక హిందూ ధర్మానికి ప్రతిఘటనగా ఉద్భవించిందని వీరశైవ సమాజం జిల్లా అధ్యక్షుడు ముక్తా శ్రీశైలం అన్నారు. ఆదివారం స్థానిక టీచర్స్ కాలనీలోని రామాలయంలో వీరశైవ సమాజం జిల్లా, మండల నూతన కమిటీలను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, లింగాయత్ లు సేవా భావంతో జీవిస్తారని, అందరికి సహాయం, సామాజిక సేవా చేయడానికి సిద్ధంగా ఉంటామన్నారు. అంతకు ముందు జిల్లా నూతన అధ్యక్షుడు ముక్తా శ్రీశైలం, గౌరవాధ్యక్షుడు జంగం శివరాజ్, ప్రధాన కార్యదర్శి గాజుల మృత్యుంజయ, కోశాధికారి చీరాల రాజశేఖర్, జిల్లా ప్రచార కార్యదర్శి ఏల్పాటి రాజ్ కుమార్, గౌరవ సలహాదారుడు కానుకుర్తి సిద్ధిరామప్ప, తదితర కార్యవర్గ సభ్యులు, మండల కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకునారు.

## గాలి వాన బీభత్సవం పిడుగు పడి రెండు కాడెద్దులు మృతి దిక్కుతోచని స్థితిలో రైతన్న



**ధరూర్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని గార్లపాడు గ్రామానికి చెందిన రైతు పాలెం నరసింహులు కాడెద్దులు ఉరుములు మెరుపులతో కూడిన వర్షంలో పిడుగు పడి లక్ష 50వేల రూపాయలు విలువచేసే రెండు కాడెద్దులు మృతి చెందాయని బాధిత రైతు తెలిపారు కాడెద్దులపై జీవన ఆధారంగా కొనసాగిస్తున్నానని ఉరుములు మెరుపులా కారణంగా రెండు ఎద్దులు మృతి చెందడంతో రైతు దిక్కు తోచని స్థితిలో ఉన్నాడు. ప్రభుత్వపరంగా రైతు పాలెం నరసింహను ఆదుకోవాలని ఆ గ్రామానికి చెందిన తోటి రైతులు యువకులు తెలిపారు.

## వర్షానికి తడిసిన వరి ధాన్యం వెంటనే కొనాలి

### - బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యులు అమర్ దీక్షిత్, మండలం అధ్యక్షులు నల్లే నర్సప్ప



**కృష్ణ మేజర్ న్యూస్ :** అకాల వర్షాలతో రైతన్న విలవిలలాడిపోయారని ఆ తడిసిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యులు అమర్ కుమార్ దీక్షిత్, ఉమ్మడి మండల అధ్యక్షులు నల్లే నర్సప్ప డిమాండ్ చేశారు. ఆదివారం పత్రిక సమావేశంలో వారు మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా కురిసిన అకాల వర్షానికి ఆయా గ్రామాల్లో కల్లాలో ఆరబెట్టిన వరి ధాన్యం కల్లముందే తడిసి ముద్దవ్వడంతో రైతన్నలు కన్నీరు మునిరయ్యారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం ములా కారణమని మండిపడ్డారు. సకాలంలో రైతుల నుండి వరి కొనుగోలు చేయకపోవడం దానికి తోడు తగినన్ని గన్ని బ్యాగులు ఇవ్వకపోవడంతో, ముఖ్యంగా సకాలంలో లారీలు పంపకపోవడం మూలానా ఆదివారం కురిసిన వర్షానికి రైతులు తీవ్ర నష్టపోయరన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులపై ఏమాత్రం చిత్తశుద్ధి ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి వెంటనే తడిసిన ధాన్యాన్ని ఎలాంటి తరుగు, షరతులు లేకుండా కొనుగోలు కేంద్రాలో కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేనియెడల బీజేపీ అధ్వర్యంలో రైతుల పక్షాన అనేక నిరసన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కావున నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కనకరాజు, ప్రధాన కార్యదర్శి నారాయణ బట్టు, తిమ్మప్ప, అంజప్ప గౌడ్, డాక్టర్ కృష్ణయ్య, మాజీ అధ్యక్షులు జయనంద్ రెడ్డి, సోమప్ప గౌడ్ ,సిద్ధప్ప గౌడ్, కేశవరెడ్డి, భీమప్ప, వెంకటేష్, అశోక్, రవి, తిప్పన్న, తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మన్ కీ బాత్ వీక్షించిన బిజెపి నాయకులు



**కృష్ణ మేజర్ న్యూస్ :** భారత దేశ ప్రధాని నరేంద్రమోడీ ప్రజలతో ముఖాముఖిగా ఆదివారం నిర్వహించిన మన్ కీ బాత్ కార్యక్రమాన్ని బిజెపి నాయకులు టివిలో వీక్షించారు.ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రజలతో మమేకమై ప్రజల సమస్యలు సూచనలు స్వీకరించే ఏకైక ప్రధాని నరేంద్రమోడీ ఒక్కరే అని అన్నారు.ఇలాంటి ప్రధాని ఉండడం గర్వకారణమని అన్నారు.ఈ కార్యక్రమంలో జాతీయ కౌన్సిల్ సభ్యులు అమర్ కుమార్ దీక్షిత్ , మాగనూర్ మండల, మాజీ అధ్యక్షులు జయానంద్ రెడ్డి,క్రిష్ణ, మాగనూర్ ఉమ్మడి మండల అధ్యక్షులు నల్లే నర్సప్ప, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కనకరాజు, ప్రధాన కార్యదర్శి నారాయణ బట్, కొత్తపల్లి మాజీ సర్పంచ్లు తిమ్మప్ప, ఆంజప్ప గౌడ్,సిద్దప్ప గౌడ్, డాక్టర్ క్రిష్ణయ్య, రవి,కంద్రాయ తిప్పన్న,చరణ్ బాబు బూత్ అధ్యక్షులు బంగి అశోక్, భీమప్ప బీజేవైఎం, నాయకులు శంకర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల కోసం మరిన్ని భూ పోరాటాలు చేద్దాం

### - వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కార్యదర్శి బి వెంకట్



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్లో జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర స్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. పేద ప్రజల భూములను బలవంతంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలే బడా కార్పొరేట్లకు అప్పజెప్తున్నారని విమర్శించారు. బడుగు, బలహీన వర్గాలకు గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కల్పిస్తున్న జాతీయ గ్రామీణ ఉపాధి పథకం కి కేంద్ర బడ్జెట్ లో 2 లక్షల కోట్ల రూపాయలు కేటాయించాల్సి ఉండగా కేవలం 86వేలకోట్ల రూపాయల కేటాయించారని విమర్శించారు.ఉపాధి హామీ పథకం వల్ల కాంట్రాక్టర్లకు పారిశ్రామికవేత్తలకు పైసా లాభం లేదని అందువల్ల ఉపాధి పథకానికి ప్రతి సంవత్సరం నిధులు తగ్గిస్తూ పథకాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఈ పథకాన్ని కాపాడుకోవాలంటే పేదలే ఐక్యంగా ఉండి ఉద్యమించాలని పిలుపునిచ్చారు. మహిళలకు 2500 రూపాయలు నిరుద్యోగ భృతి తదితర హామీలను రేవంత్ రెడ్డి వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూములు సాగు చేస్తున్న పేదలకు భూభారతిలో పట్టాలు చేసి రైతు భరోసా రైతు బీమా వర్తింపచేయాలని రిమాండ్ చేశారు. గత సంవత్సరం కాలం పాటు సంఘం ఆధ్వర్యంలో చేసిన పోరాటాలు అనుభవాలు భవిష్యత్ కర్తవ్యాలను సమావేశంలో ప్రవేశపెట్టారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బాలప్ప గోపాల్.విఐటియు జిల్లా కార్యదర్శి బలరాం.తెలంగాణ వ్యవసాయ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్య గౌడ్. మరికల్ భూ పోరాట కమిటీ నాయకులు ఆర్ భీమ్ రాజు.బి మల్లయ్య.జి గోవర్ధన్.జి సుదర్శన్.జి వెంకటేష్.పెద్ద ఎంకమ్మ వాళ్ళ.లక్ష్మమ్మ.పెద్ద ఎంకమ్మ వాళ్ళ రాములు.పెద్ద ఎంకమ్మల లక్ష్మయ్య.మోడీ శ్రీరాములు.భూ పోరాట కార్యవర్గ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించి,భారీ కాన్వాయ్ తో వరంగల్ కు బయలుదేరిన గద్వాల నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు



**గద్వాల మేజర్ న్యూస్:** బీఆర్ఎస్ పార్టీ 25వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని గద్వాల పట్టణంలోని పాత బస్టాండ్ నందు మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా గద్వాల నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు బీఆర్ఎస్ జెండాను ఎగరవేశారు. అనంతరం,పార్టీ నాయకులకు,కార్యకర్తలకు బి ఆర్ ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అంతక ముందు, ధరూర్ రోడ్డు నోబెల్ స్కూల్ నుంచి భారీ కాన్వాయ్ తో కృష్ణవేణి చౌక్ వరకు ర్యాలీ నిర్వహించి, పట్టణంలోని మహాత్మ గాంధీ,మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలవేసి,వరంగల్ లో జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ బయలుదేరారు.

## బిఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించి

### - వరంగల్ కు బయలుదేరిన ధరూర్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని వైయస్సార్ చౌరస్తాలో గద్వాల నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ధరూర్ మండలం కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ జెండాను బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ధరూర్ వెంకటేష్ నాయుడు పార్టీ నాయకులు తో కలిసి,జెండాను ఆవిష్కరించి అనంతరం వరంగల్ లో జరిగే రజతోత్సవ సభకు బయలుదేరారు.

## మదనాపురంలో బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు....



**మదనాపురం మేజర్ న్యూస్ :** మదనాపురం పట్టణంలో దేవరకద్ర నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి సూచన మేరకు బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరిగాయి.పట్టణ అధ్యక్షులు ఆవుల బాలకృష్ణ బిఆర్ఎస్ జెండాను మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ శ్రావణ్ కుమార్ రెడ్డి,మాజీ సర్పంచ్ రామ్ నారాయణ,మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు చాంద్ పాషా,నాయకులతో కలిసి ఆవిష్కరించి బాణసంచా కాల్చారు.అనంతరం ప్రజలకు పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్లు దేశి వెంకటేష్,సత్యం యాదవ్,నాయకులు వాసిరెడ్డి,కరుణాకర్ యాదవ్,డిసి అశోక్,శ్రీనివాసులు,నరసింహ,వేణు,రాములు,చికెన్ రాములు,కృష్ణమ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద చింతరేవులలో అన్న ప్రసాద వితరణ



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పెద్ద చింతరేవుల శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో అమావాస్య సందర్భంగా ఆదివారం శ్రీ ఆంజనేయ అన్నదాన ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఉదయం ఆలయంలో అర్చకులు కృష్ణచారి ఆధ్వర్యంలో పూజలు అభిషేకాలు జరిగాయి. దేవాలయంను సందర్శించిన న్యాయమూర్తి జోగులాంబ గద్వాల జిల్లా అదనపు సీనియర్ సివిల్ జడ్జి టీ.లక్ష్మి శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయాన్ని సందర్శించారు. ఆలయ అర్చకులు వారికి ఘనంగా స్వాగతం పలికి దేవాలయంలో ప్రత్యేక పూజలు,అర్చనలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు వరం లాంటిది

## – షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



కొత్తూర్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 27): ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఆరోగ్యపరిరక్షణకు అధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వరంగసంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా కోట్ల రూపాయల నిధులను నిరుపేదల వైద్య ఖర్చుల నిమిత్తం మంజూరుచేస్తున్నట్లు ఆయన వివరించారు. కొత్తూర్ మండలం మక్తగూడ గ్రామానికి చెందిన కాట్న రమేష్ కు రాష్ట్ర ప్రభుత్వం మంజూరుచేసిన 60వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును ఆదివారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ బాధితుడికి అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి వరం లాంటిదన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.బి పల్లి మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్, గూడూరు మాజీ ఉపసర్పంచ్ దయాకర్ గుప్తా, నాయకులు వడే శేఖర్, దర్శన్ , బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాలకు రాజ్యాగ ఫలాలు అంబేద్కర్ పుణ్యామే

- మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి
- ఎస్టీ ఇంట్లో సన్నబియ్యం విందుభోజనం
- నేదునూరులో జై బాపు, జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమంలో కేఎల్ఆర్



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఏప్రిల్ 27): బాబా సాహెబ్ బీఆర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగ ం వల్లనే అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పారీ ఇంచార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం జై బాపు, జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా కందుకూరు మండలం నేదునూరు, మాన్యగూడలో ఇంటింటికి కరపత్రాలు పంచి అవగాహన కల్పించారు. అనంతరం గిరిజన ఇంట్లో సన్నబియ్యంతో విందు భోజనం చేశారు. ఈసందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 200 యూనీట్ల ఉచిత విద్యుత్, రైతు ఋణ మాఫీ, ఐదు వందలు గ్యాస్ సిలిండర్ సహ కొత్త రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇళ్లు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికే దక్కిందన్నారు. గత ప్రభుత్వంలో 10 ఏళ్లలో రేషన్ కార్డులు, ఇళ్ల కోసం ప్రజలు ఎదురు చూశారని ఆయన గుర్తు చేశారు. భారత రాజ్యాంగం ప్రకారమే రిజర్వేన్లు వచ్చి సర్పంచ్‌లు,ఎంపీటీసీలు, జడ్పీటీసీలుగా ప్రజాప్రతినిధులుగా బడుగు, బలహీన వర్గాల వారు ఎన్నిక కావడం జరుగుతుందని పేర్కొన్నారు. రాజ్యాంగ విలువలను ప్రజలకు తెలియ జేయాలని మనువాద సిద్ధాంతాన్ని అమలు చేసేందుకు కేంద్ర సర్కార్ చేస్తున్న తిప్పి కొట్టాలని కి చ్చెన్న పిలుపునిచ్చారు. సమసమాజ నిర్మాణం జరిగినప్పుడే బీద,ధనిక, కుల మత వర్ణ వివక్ష పోతుందన్నారు. కులగణన చేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ, ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత చేసి సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్ సామాజిక న్యాయం చేసిందని కిచ్చెన్న అన్నారు. బాపూజీ, అంబేద్కర్, రాజ్యాంగం గురించి ప్రజలందరికి తెలియచేయాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యులు దేప భాస్కర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీలు ఏనుగు జంగారెడ్డి, బొక్క జంగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ నాయక్,మాజీ వైస్ ఎంపీపీ గంగుల శమంత ప్రభాకర్‌రెడ్డి, మండల కోఆర్డినేటర్ ఎండి అప్జల్‌బేగ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కంబాలపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి, ప్రశాంత్, సురేందర్, యుగేందర్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాణ ప్రతాప్‌రెడ్డి, జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి, నాయకులు అందుగుల సత్యనారాయణ, సరికొండ పాండు, మూల హన్మంత్‌రెడ్డి, డిల్లీ శ్రీధర్, నర్సింహ,వరికుప్పల బాబు, ఇంద్రకంటి రాకేష్ గౌడ్, సయ్యద్ అజీజ్, బుక్క ప్రశాంతి పాండురంగారెడ్డి, జగదీష్, గాదె కుమార్, శేఖర్, సోలీపేట అమరేందర్‌రెడ్డి,యూత్, ఎస్సీ సెల్ అధ్యక్షులు సౌడపు వెంకటేష్ గౌడ్, కత్తుల వెంకటేష్,జగన్, నరేష్, యాదగిరి, మల్లేష్, బాలయ్య, జగన్,సంజీవ, ప్రవీణ్‌రెడ్డి యాదరెడ్డి, మాదవరెడ్డి, మహేష్, పాండు, పర్వేజ్, మున్వార్, సోహైల్, శ్రీకాంత్,టిల్లు, భాస్కర్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



# రజతోత్సవ సభకు బయలుదేరిన బిఆర్ఎస్ నాయకులు

## బిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరించిన సబితా రెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 27):మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో లెనిన్ నగర్ బి ఆర్ ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించిన మహేశ్వరం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి. భారత రాష్ట్ర సమితి పార్టీ 25వ వార్షికోత్సవ సందర్భంగా బి ఆర్ ఎస్ పార్టీ కుటుంబ సభ్యులకి కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె వరంగల్లో తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రజిత ఉత్సవ బహిరంగ సభలో పాల్గొనడానికి బయలుదేరి వెళ్లారు. మహేశ్వరం నియోజకవర్గం నుంచి భారీ సంఖ్యలో ప్రజలు వరంగల్ కు చేరుకున్నట్లు ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ అధ్యక్షుడు కామేష్ రెడ్డి, పార్టీ కుటుంబ సభ్యులు, దిప్ లాల్ చౌహన్, భూపాల్ రెడ్డి, బోక్క రాజేందర్ రెడ్డి, మోహన్ నాయక్, కార్యకర్తలు నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలి

## బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెల శ్రీరాములు యాదవ్



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఏప్రిల్ 27): మెరుగైన వైద్యకోసం అవసరమైన ఆర్థిక సహాయం పొందడానికి అందించే సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జీ అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. మండలంలోని గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన పాలమూరి అనుసూయ మోకాలు చిప్పల శస్త్ర చికిత్స చేయించుకోగా ఆర్థిక సహయం కోసం మాజీ సర్పంచ్ గౌర ప్రభాకర్‌ను సంప్రదించగా నియోజకవర్గం పార్టీ కారాలయంలోద్వారా దరఖాస్తు చేసుకోగా సీఎం సహయ నిధినుండి రూ. 56 వేల రూపాయలు మంజూరి అయ్యాయి. అట్టి చెక్కును ఆదివారం శ్రీరాములు యాదవ్, రాష్ట్ర అధికార ప్రతినిధి గంగాపురం వెంకట్‌రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం కన్వీనర్ ఎల్మటి దేవేందర్‌రెడ్డిలతో కలిసి లబ్దిదారులకు అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రభుత్వం అందించే సీఎం సహయ నిధిని అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# పోచమ్మ గుడిలో అన్నదాన కార్యక్రమం...



మణికొండ మేజర్ న్యూస్ (ఏప్రిల్ 27)ః ఆదివారం అమావాస్య సందర్భంగా మణికొండ మున్సిపల్‌లోని పోచమ్మ తల్లి దేవాలయంలోని ఏర్పుల శ్రీకాంత్ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాలలో కెల్లా అన్నదానం మహాదానం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్‌నాయకులు దూళిపాళ సితారాం, బొమ్మి ఉపేందర్‌రెడ్డి, శ్రీకాంత్, కుంభగళ్ల ధన్‌రాజ్, అందె లక్ష్మణ్‌రావు, కల్వ రమేష్‌షేకర్ తో పాటు నాయకులు, కార్యకర్తలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## వచ్చిన భక్తులకు అన్నదానం ఏర్పాటు



**కోయిలకొండ న్యూస్:** ఆదివారం అమావాస్య సందర్భంగా శ్రీ రామ కొండ క్షేత్రం పైన శ్రీరాముని దర్శించుకోవడానికి వచ్చిన భక్తులకు శ్రీరామ కొండదేవాలయం చైర్మన్ రవీందర్ రెడ్డి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అంతకుముందు శ్రీరామ కొండ ఆలయ చైర్మన్ రవీందర్ రెడ్డి శ్రీరామ పాదాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా మండల కేంద్రానికి చెందిన సిరాజుద్దీన్ , నాజిమ్ వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కృష్ణయ్య, నారాయణ గౌడ్, మాజీ ఎంపిటిసి రాజ్ కుమార్, మోహన్ రెడ్డి, కురుమయ్య, పులి నరసింహులు ,లక్కీ లక్ష్మణ్ గౌడ్, రాజు, శ్రీనివాసులు, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసిన మండల కాంగ్రెస్ నాయకులు



**కోయిలకొండ మేజర్ న్యూస్:** ఆదివారం అమావాస్య సందర్భంగా శ్రీరామ పాదాన్ని దర్శించుకోవడానికి వచ్చిన భక్తులకు మండల కాంగ్రెస్ నాయకులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఏటా వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నామని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవి, నారాయణపేట కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ అధ్యక్షులు యాదయ్య, మాజీ ఎంపిటిసి యాదవ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్యపాల్ రెడ్డి, సంపత్ కుమార్, పి శేఖర్, రామస్వామి, విట్టల్ నాయక్ ,రవి నాయక్ ,భాస్కర్ నాయక్, దస్తు, మాణిక్యం ,కిష్టప్ప, అనిమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలలోనే రైతులు తమ ధాన్యాన్ని విక్రయించాలి. మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పిఎసిఎస్ ద్వారా కొనుగోలు చేస్తున్న కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు తమ ధాన్యాన్ని విక్రయించాలని మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు తెలిపారు. ఆదివారం మండల పరిధిలోని జిల్లెల గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పార్టీ నాయకులు, రైతులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళారుల చేత రైతులు మోసపోవద్దనే ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం రైతులకు మద్దతు ధరతో పాటు ప్రభుత్వమే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు, సన్న రకం ధాన్యానికి అదనంగా 500 బోనస్ ఇస్తున్నట్లు జిల్లెల్ల రాములు తెలిపారు, ప్రతి ఒక్కరూ కొనుగోలు కేంద్రాలలో తమ ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని ఆయన సూచించారు, కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వమని జిల్లెల్ల రాములు పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీకాంత్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, మహేందర్, ఎముక రవి, కుమ్మరి బాలకృష్ణ, తాడం పుల్లయ్య, శ్రీహరి, కుమ్మరి, సాయిబాబు, కృష్ణారెడ్డి, డొక్కు బాలరాజు, దార పాండ్, చిక్కొండ మల్లయ్య, పి, శ్రీశైలం, టి, నరసింహ, డొక్కు శ్రీశైలం, రైతులు తదితరులు ఉన్నారు..

## చలో వరంగల్ బిఆర్ఎస్ రజతోత్సవ సభకు తరలి వెళ్లిన నాయకులు



**ఉప్పునుంతల మేజర్ న్యూస్:** ఉప్పునుంతల మండల పరిధిలో బిఆర్ఎస్ టిఆర్ఎస్ అధ్యక్షుడు కొత్త రవీందర్ రావు ఆధ్వర్యంలో వివిధ గ్రామాలలో టిఆర్ఎస్ 25 ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించిన అనంతరం గ్రామాల నుంచి బస్సులలో వరంగల్ లో జరిగే సభకు పెద్ద మొత్తంలో నాయకులు కార్యకర్తలు బయలుదేరారు.

# భక్తులతో కిటకిటలాడిన శ్రీ రామ కొండ క్షేత్రం

**- శ్రీరామ పాదాన్ని దర్శించుకున్న ఎంపీ డీకే అరుణ..**

**- పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసిన ఎస్సై భాస్కర్ రెడ్డి**





**కోయిలకొండ మేజర్ న్యూస్:** ఆదివారం అమావాస్య సందర్భంగా శ్రీరామకొండ క్షేత్రం పైన వెలిసిన స్వయంభు శ్రీ రామ పాదాన్ని దర్శించుకోవడానికి వచ్చిన భక్తులతో శ్రీరామకొండ క్షేత్రం భక్తులతో కిటకిటలాడింది. ఎంపీ డీకే అరుణ శ్రీ రామ పాదాన్ని దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తానని ఆమె తెలిపారు. అదేవిధంగా క్షేత్రం పైకి వచ్చిన భక్తులు కోనేరులో స్నానం ఆచరించి శ్రీరామ పాదాన్ని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అదేవిధంగా కొండపైన వెలిసిన వలమూలికలను భక్తుల వెంట తీసుకుని వెళ్లారు. అదేవిధంగా వచ్చిన భక్తులకు నారాయణపేట బిజెపి నియోజకవర్గం ఇంచార్జ్ రతంగ్ పాండు రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న ప్రసాదాన్ని ఎంపీ డీకే అరుణ ప్రారంభించారు. అదేవిధంగా వచ్చిన భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై భాస్కర్ రెడ్డి పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

## నేడు అచ్చంపేటకు రానున్న ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ.

**- ఉమామహేశ్వర స్వామిని, రంగాపూర్ నిరంజన్ షావలి దర్గాను దర్శించుకోనున్న ఎమ్మెల్యే**



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** గత రెండు నెలల క్రితం అనారోగ్యంతో గుండెకు ఆపరేషన్ చేయించుకున్న డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ కోరుకున్న అనంతరం నేడు సోమవారం అచ్చంపేటకు రానున్నారు. ఈ సందర్భంగా అచ్చంపేట మండల పరిధిలోని శ్రీ ఉమామహేశ్వర స్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం రంగాపూర్ గ్రామంలో గల నిరంజన్ షావలి దర్గాను, పట్టణంలోని భ్రమరాంబ ఆలయాన్ని, కన్యకా పరమేశ్వరి ఆలయాన్ని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. అని పార్టీ శ్రేణులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆలయాల సందర్శన అనంతరం ఉదయం 11 గంటలకు పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో నేతలకు అందుబాటులో ఉండి అచ్చంపేట పట్టణంలో నిర్వహించే బొడ్రాయి పండుగ ఏర్పాట్లను సంబంధిత శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాలకు అచ్చంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మండల పార్టీ అధ్యక్షులు వివిధ విభాగాలకు చెందిన చైర్మన్లు, మాజీ జెడ్పిటిసిలు, ఎంపీపీలు, సింగల్ విండో చైర్మన్లు, సర్పంచులు, ఎంపిటిసిలు, పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు, నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, సోషల్ మీడియా డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొననున్నారని తెలిపారు.

# అన్నదానం మహాదానం.

**- ప్రముఖ వ్యాపారవేత జూలూరి రమేష్ బాబు.**




**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** అన్నదానం మహాదానమని కల్వకుర్తి పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత జూలూరి రమేష్ బాబు అన్నారు. ఆదివారం పట్టణంలోని ఆర్టీసీ బస్సు స్టాండ్ ఆవరణలో ఆర్యవైశ్య మహా సభ పట్టణ, మండల సంఘం ఆధ్వర్యంలో అమావాస్య అన్న ప్రసాదం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జూలూరి రమేష్ హాజరయ్యారు, అనంతరం వాసవి కన్యకాపరమేశ్వరి దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్న ప్రసాదం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రమేష్ బాబు తో పాటు పట్టణ, మండల ఆర్యవైశ్య మహాసభ సంఘం అధ్యక్షులు వాస శేఖర్, గంధం కిరణ్, ప్రసాద్ లు మాట్లాడుతూ ప్రతి నెల దాతల సహకారంతో ప్రతి అమావాస్య రోజున బోజన ప్రసాదాలు వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు, సహకరించిన దాతలు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ లాంటి సేవా కార్యక్రమాలు ఆర్యవైశ్యుల అందరి సహకారంతో మరిన్ని సేవ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. దాదాపు 300 మందికి అన్న ప్రసాదం పంపిణీ చెయ్యడం జరిగిందని వారు తెలిపారు, అమావాస్య టీం సభ్యులు గార్లపాటి శ్రీనివాసులు, సంబు ముత్యాలు, ఆర్యవైశ్య సంఘం, అనుబంధ సంఘాల నాయకులు రైస్ మిల్లర్స్ అసోసియేషన్, రికార్డ్ గ్రేటర్ అసోసియేషన్, కిరాణం అసోసియేషన్ పట్టణ, మండల సంఘం, వాసవి క్లబ్ ఆవోప, ఆర్యవైశ్య యువజన సంఘం సభ్యులు తదితరులు ఉన్నారు.

## విద్యార్థినిని అభినందించిన రాజ్ కుమార్ రెడ్డి



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో ఇటీవల వెలువడిన ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సర పరీక్షా ఫలితాల్లో దామరగిద్ద మండలానికి చెందిన వెంకటప్ప-విజయ దంపతుల కుమార్తె అక్షయ 469/470 మార్కులను సాధించి రాష్ట్ర స్థాయిలో నిలిచింది. ఈ విషయాన్ని తెలుసుకున్న భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి విద్యార్థిని అక్షయ నివాసానికి చేరుకొని శాలువతో ఘనంగా సత్కరించి అభినందించారు. విద్యార్థినీ విద్యార్థులు చక్కగా చదువుకొని నారాయణపేట జిల్లా పేరును వ్యాపింపజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, పోలీసు పటేల్ మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, గోపాల్ గౌడ్, హనుమంతు, వై.సంతోష్, శివరాజ్, ఎం.సంతోష్, నరేష్ గౌడ్, కృష్ణ, చామకూర నగేష్, వంశీరెడ్డి, గోపాల్, అశోక్, వెంకటరావు, విద్యార్థిని తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, భూత్పూర్
గద్వాల జిల్లా :
గద్వాల ప్రతినిధి, రూరల్, టౌన్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు, అయిజ, అలంపూర్
నారాయణపేట జిల్లా : ఊట్కూర్
వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, పెబ్బేరు, పాన్‌గల్, ఖిల్లఘణపురం
నాగర్‌కర్నూల్ జిల్లా :
బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, తిమ్మాజిపేట
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757